# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

## కమిషనర్ ఎన్ రవికిరణ్



**సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఎన్ రవికిరణ్**

**వరంగల్ సిటీ, ఆగస్టు 16 :** పట్టణ స్వయం ఉపాధి పథకం లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ ఎన్ రవికిరణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీతో ఆయన సమావేశమయ్యారు. వ్యక్తిగత రుణాలు పొందడానికి నగరంలో వివిధ స్వయం సహాయక బృందాల నుంచి 943 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అయితే లబ్ధిదారుల ఎంపిక లక్ష్యం 200 మాత్రమేనని పేర్కొన్నారు. 50 మంది వీధి వ్యాపారులు. 50 మంది ముద్రా రుణాలకు సంబంధించినవిగా వివరించారు. వంద మందిని జనరల్ క్యాటగిరిలో ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఐసీ జీఎం శ్రీనివాస్, మెప్మా టీపీవో విజయలక్ష్మి, టీఎంసీ రమేశ్, వెంకటరమణా తదితరులు పాల్గొన్నారు.